# 'పచ్చదనం-స్వచ్ఛదనం'తోనే మానవాళికి మనుగడ

- ప్రభుత్వ కార్యక్రమాన్ని పండువలా జరపాలి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- శ్రీనగర్ కాలనీలో 'పచ్చదనం-స్వచ్ఛదనం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**కొత్తగూడెం, ఆగష్టు05(కెరటం ప్రతినిధి)**

'పచ్చదనం, స్వచ్ఛదనం'తోనే సమస్త మానవాళికి మెరుగైన మనుగడ సాధ్యమవుతుందని, కలుషిత వాతరవారంతోనే విపత్కర పరిస్థితులు, ప్రకృతి విపత్తులు ఏర్పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కొత్త గూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'పచ్చదనం-స్వచ్ఛదనం'కార్యక్రమాన్ని లక్ష్మీదేవిపల్లి మండలం, శ్రీనగర్ కాలనీలో సోమవారం అయన ప్రారంభించారు. గ్రామంలో మొక్కలు నాటిన అనంతరం శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటైన ప్రారంభోత్సవ సభలో కూనంనేని మాట్లాడుతూ మొక్కలు నాటడం, పరిసరాలను పరిశు భ్రం చేయడం కేవలం ప్రభుత్వ కార్యక్రమంగానే భావించొద్దని, ప్రతి ఒక్కరు భాద్యత తీసుకుంటే పచ్చదనం, స్వచ్ఛదనం కల సాకారం అవుతుందన్నారు. కొద్దిరోజులకు కార్యక్రమాన్ని పరిమితం చేయడం వల్ల ఆశించిన లక్ష్యాలకు చేరుకోలేమని, నిత్య ప్రక్రియగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలన్నారు. చెట్లు నరకడం వళ్ళ వచ్చే ఇబ్బందులపై, ప్రధానంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడివో చలపతిరావు, ఎంపివో శ్రీనివాసరావు, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ ఏ ఈ వెంకటస్వామి, సిపిఐ జిల్లా కార్యదర్శి, కొత్తగూడెం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా, ఎంపిటిసి కోళ్ల పద్మ, మాజీ ఉప ససర్పంచులు లగడపాటి రమేష్, చింత నాగమణి, స్థానికులు తాళ్లూరి వెంకటేశ్వర్ రావు, పూనెం శ్రీనివాస్, వట్టి సాంబశివరావు, నేరెళ్ల రమేష్, అఫ్జల్, గౌస్ పాషా, అన్వర్ పాషా తదితరులు పాల్గొన్నారు.





## తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష

### అంగన్వాడీ టీచర్ బానోత్ జ్యోతి

**కొత్తగూడెం, ఆగష్టు05(కెరటం ప్రతినిధి)**

స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సోమవారం లక్ష్మీదేవి పల్లి మండలం గట్టుమల్ల గ్రామపంచాయతీ గంగమ్మ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తూ గృహ సందర్శన చేసి అనంతరం తల్లిపాల వారోత్సవాల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ బానోత్ జ్యోతి, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, గ్రామస్తులు పాల్గొన్నారు



# బీజేపీ అధికారంలో ప్రజల జీవన పరిస్థితి అంధకారం

- సింగరేణిని తన కార్పొరేట్ మిత్రులకు దారాదత్తం చేస్తుంది...
- సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు విజయ్ రాఘవన్...
- సింగరేణి పరిరక్షణ కొరకు ఉద్యమం కొనసాగిస్తాం
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య




**కొత్తగూడెం, ఆగష్టు05(కెరటం ప్రతినిధి)**

బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల జీవన పరిస్థితి అంధకారంలోకి నెట్టి వేసినట్లు అయిందని సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు విజయ్ రాఘవన్ అన్నారు. సింగరేణి పరిరక్షణ బస్సు యాత్ర ముగింపు సభ సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అధ్యక్షతన స్థానిక రైల్వే స్టేషన్ సెంటర్లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఆరు జిల్లాల ప్రజల బతుకులకు సంభందించిన సమస్యపై సిపిఎం రాష్ట్ర కమిటీ యాత్ర నిర్వహించందని అన్నారు. బీజేపీ ప్రభుత్వంలో నిత్యావసర ధరలు ఆకాశాన్ని తాకాయని, ప్రజల కొనుగోలు శక్తి పడిపోయిందని అన్నారు. అయినా ప్రజల భాధలు పట్టించుకోకుండా తన మిత్రులు కార్పొరేట్ సభ్యులకు లాభాలు తెచ్చిపెట్టడం కోసం దేశ సంపదను కట్టబెట్టడానికి ఉవ్విలూరుతున్నారని విమర్శించారు.దేశంలో నిరుద్యోగం నలభై శాతానికి పెరిగిందని వారి సమస్య పరిష్కారం కొరకు కృషి చేయట్లేదని అన్నారు. మోడీ ప్రభుత్వాన్ని ప్రజలు వ్యతిరేకించి తక్కువ సీట్లు. ఇచ్చారని కొన్ని పార్టీలు ఆయనకు మద్దతు ఇచ్చి అధికారం ఇవ్వడానికి సహకరించాయని అన్నారు. వారికి బహుమతిగా సింగరేణి బొగ్గు బ్లాకులను కట్టబెడుతున్నారని విమర్శించారు..కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానాలు వ్యతిరేకించే దమ్ము ఎర్రజెండాకు మాత్రమే ఉందని అన్నారు.అందుకే సింగరేణి పరిరక్షణ కొరకు సిపిఎం నికరంగా పోరాడుతూ తన దేశ భక్తిని చాటుకుంది అన్నారు.సింగరేణి లాభాల్లో నడుస్తుందని అందుకే కార్పొరేట్ కళ్ళు దాని పై పడిందని, వారికి లాభాల కోసమే ప్రైవేటీకరణ చేస్తున్నారని అన్నారు. సింగరేణి ప్రైవేటీకరించం అంటూనే బొగ్గు బ్లాకుల వేలం ప్రక్రియ పెడుతున్నారని ఎద్దేవా చేశారు.

**సింగరేణి పరిరక్షణ కొరకు ఉద్యమం కొనసాగిస్తాం**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య**

తెలంగాణలో సింగరేణి పరిరక్షణ కోసం ఉద్యమం కొనసాగిస్తాం అని వీరయ్య అన్నారు.అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని రాష్ట్ర ప్రభుత్వం పోరాటం చేయాలని కోరారు. సింగరేణి వేలం ప్రక్రియకు వ్యతిరేఖంగా రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు.సింగరేణి ప్రైవేటీకరణ అయితే సింగరేణి కుటుంబాలకు మాత్రమే కాదు రాష్ట్ర ప్రజలకు కూడా నష్టమే అనై అన్నారు.ప్రజల సంపదను భావితరాలకు అందించడం కోసం భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ ఆషయ్య కాసాని ఐలయ్య మందా నరసింహారావు జగదీష్ మచ్చా వెంకటేశ్వర్లు ఏ జే రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యం జ్యోతి లిక్కి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



